వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం డిసెంబరు 16, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఐపీఎస్ సంజయ్‌కు ఊరట.. షరతులతో బెయిల్ మంజూరు



ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణల కేసులో జైలులో ఉన్న ఐపీఎస్ అధికారి సంజయ్‌కు ఊరట లభించింది. విజయవాడ ఏసీబీ కోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. బెయిల్ కోసం రూ. 50 వేల చొప్పున ఇద్దరు వ్యక్తుల పూచీకత్తును సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో పాటు, మూడు రోజుల్లోగా తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించాలని, ప్రతి శుక్రవారం దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని స్పష్టమైన షరతులు విధించింది. అగ్నిమాపక శాఖ డీజీగా పనిచేసిన సమయంలో సంజయ్ నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అగ్ని-ఎన్‌వోసీ వెబ్‌పోర్టల్, మొబైల్ యాప్ అభివృద్ధి కాంట్రాక్టులో అవకతవకలు జరిగాయని, పనులు పూర్తికాకముందే రూ. 59 లక్షలకు పైగా చెల్లింపులు చేశారని ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆయన ఆగస్టు 26న ఏసీబీ కోర్టులో లొంగిపోగా, అప్పటి నుంచి విజయవాడ జైలులో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఇదే కేసులో సహ నిందితుడిగా ఉన్న కొండలరావుకు (ఏ4) కూడా కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం!



సామాజిక తెలంగాణే ధ్యేయం.. త్వరలోనే పార్టీ.. దానికి ప్రజలు సూచించిన పేరే పెడతాం

యువత, మహిళలకు అవకాశాలిస్తాం

రేవంత్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

'ఆస్క్ కవిత' కార్యక్రమంలో నెటిజన్లతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



## ప్రధాని మోడీని ఎవరూ దూషించలేదు

ఏమీ లేకుండానే బీజేపీ రాద్ధాంతం చేస్తోంది

ఎవరో కార్యకర్త అన్నదాన్ని సభలోకి ఎందుకని ప్రశ్న

## పేదల పొట్ట కొట్టడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం



ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

పేదలపై భారంగా కేంద్ర కొత్త బిల్లు

నిధుల కోతలతో గ్రామీణ పేదలకు దెబ్బ

నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : సీతక్క

# మూడో దశకు రంగం సిద్ధం

పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగింపు

బుధవారం 3,752 సర్పంచ్ స్థానాలకు పోలింగ్

గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా



హైదరాబాద్: రాష్ట్రంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఈ విడతలో భాగంగా బుధవారం (17న) ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టి గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు. అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించనున్నారు. మూడో విడత ఎన్నికలకు సంబంధించి గ్రామ పంచాయతీల్లో ఏర్పాట్లను అధికారులు వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. ప్రీపోల్ ఏర్పాట్లలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రిని సోమవారం నుంచే పోలింగ్ కేంద్రాలకు

- మిగతా 2వ పేజీలో



## దేవుడిని విశ్రాంతి కూడా తీసుకోనివ్వరా?

డబ్బులిచ్చే ధనవంతులకు ప్రత్యేక పూజలంటూ అంతరాయం కల్గిస్తారా?

బృందావన్‌లోని బంకీ బిహారీ జీ ఆలయ నిర్వాహకులపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: ఆలయాల్లో ధనవంతులిచ్చే డబ్బుల కోసం కక్కుర్తిపడి దేవుడి విశ్రాంతి వేళలోనూ ప్రత్యేక పూజలకు అనుమతించడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడి విశ్రాంతికి అంతరాయం కల్గిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. బృందావన్‌లోని

- మిగతా 2వ పేజీలో



## ఇకపై ఇంటి నుంచే యూరియా బుకింగ్

రైతుల కోసం ప్రత్యేక మొబైల్ యాప్

రబీ సీజన్ నుంచి డిజిటల్ విధానం

డిసెంబర్ 20 నుంచి ప్రయోగాత్మక అమలు

క్యూలైన్లకు గుడ్‌బై: మంత్రి తుమ్మల

హైదరాబాద్, డిసెంబరు 15 : యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడే పరిస్థితికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యూరియాను ఇంటి నుంచే మొబైల్ ద్వారా బుక్ చేసుకునేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టనుంది. రబీ సీజన్ ముందస్తు ఏర్పాట్లపై సోమవారం నిర్వహించిన సమీక్షలో ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఎరువుల యాప్‌ను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. యూరియా సరఫరాలో పారదర్శకత పెంచడంతో పాటు, పక్కదారి పట్టకుండా పంటలు సాగు చేసే రైతులకే అందించడమే ఈ విధానం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. యూరియా అధిక వినియోగం వల్ల భూసారంపై పడే ప్రభావాలపై రైతులకు అవగాహన

- మిగతా 2వ పేజీలో

## ఉపాధి హామీకి కొత్త పేరు

మహాత్మాగాంధీ పేరు తొలగించిన కేంద్రం

125 రోజులకు ఉపాధి గ్యారెంటీ పెంపు

రాష్ట్రాలకు కోటా విధానం, అదనపు ఖర్చు భారం

లోక్‌సభలో వీబీ-జీరామ్‌జీ బిల్లు ప్రవేశం




న్యూఢిల్లీ, డిసెంబరు 15: కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కొత్త పేరు, కొత్త రూపాన్ని తీసుకొచ్చింది. ఇప్పటివరకు అమలులో ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇకపై 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్%–%(గ్రామీణ్ (వీబీ%–%జీరామ్‌జీ)'గా పిలవనున్నారు. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం పాత చట్టాన్ని ఉపసంహరించి, వీబీ–జీరామ్‌జీ–2025 బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు.కేవలం ఉపాధి కల్పనకే పరిమితమైన పాత చట్టానికి భిన్నంగా, కొత్త బిల్లు వికసిత భారత్–2047 లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించినట్లు మంత్రి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయాన్ని కలిగించే ఉమ్మడి ఆస్తుల సృష్టి, వాటిపై గ్రామస్థులకు హక్కులు కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. కొత్త బిల్లులో కీలక మార్పుగా ఉపాధి గ్యారెంటీ

- మిగతా 2వ పేజీలో



## పంచాయతీ ఎన్నికల అనంతరం హింస

ఓడిపోయిన అభ్యర్థి కుటుంబంపై ట్రాక్టర్‌తో దాడి

నలుగురు మహిళలకు తీవ్ర గాయాలు

సోమర్‌పేటలో ఉద్రిక్తత, రాస్తారోకో

ఇతర జిల్లాల్లోనూ సర్పంచ్‌లపై దాడులు

సిర్పూర్, డిసెంబరు 15 : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సోమర్‌పేటలో పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే రాజకీయ కక్షలు హింసాత్మకంగా మారాయి. ఓడిపోయిన అభ్యర్థి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని సర్పంచ్ సోదరుడు ట్రాక్టర్‌తో దాడికి పాల్పడిన ఘటన గ్రామంలో కలకలం రేపింది. స్థానికులు, బాధిత కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. రెండురోజుల క్రితం పాపయ్య సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు. ఇదే ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి బిట్ల బాలరాజు ఇంటిపై సోమవారం ఉదయం పాపయ్య సోదరుడు చిరంజీవులు దాడికి తెగబడ్డాడు. బాలరాజు ఇంటి ఎదుట కూర్చున్న మహిళలపైకి ట్రాక్టర్‌ను దూకించడమే కాకుండా, ఆపై ఇంటిని ఢీకొట్టాడు. ఈ ఘటనలో గంజి భారతి, తోట శారద, బాలామణి, సత్తవ్వలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే సమీప ఆస్పత్రికి తరలించారు. భారతి, శారద పరిస్థితి విషమంగా ఉండగా, వారిలో ఒకరి చేయి నుజ్జునుజ్జయింది. ఎన్నికల్లో ఓడిపోయిన బాలరాజును పరామర్శించిన అనంతరం ఉదయం నీరెండ సమయంలో వాకిట్లో కూర్చున్న సమయంలోనే ఈ దాడి జరిగినట్లు బాధితులు తెలిపారు. ఘటన అనంతరం

- మిగతా 2వ పేజీలో

# మూడో దశకు రంగం సిద్ధం

తరలించారు. సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిఘా పెంచారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా షామియానాలు, తాగునీటి వసతులు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రంకల్లా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది అందరూ ఆయా పోలింగ్ బూత్‌లకు చేరుకోనున్నారు. మూడో విడతలో మొత్తం 4,157 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నోటిఫై చేయగా, 11 పంచాయతీల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. అలాగే 36,434 వార్డుల్లో 112 చోట్ల నామినేషన్లు రాలేదు. ఇప్పటికే 394 సర్పంచ్ స్థానాలు, 7,916 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. దీంతో మిగిలిన 3,752 సర్పంచ్ పదవులకు 13,128 మంది, 28,406 వార్డు సభ్య స్థానాలకు 75,283 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

# ప్రధాని మోడీని ఎవరూ దూషించలేదు

కాంగ్రెస్ చేపట్టిన ఓట్ చోరీ సభలో ప్రధాని మోడీని దూషించారంటూ పార్లమెంట్ ఉభయ సభల్లో బీజేపీ సభ్యులు ఆందోళన చేపట్టారు. సోమవారం సమావేశాలు ప్రారంభం కాగానే అధికార పార్టీ సభ్యులు నిరసన చేపట్టారు. రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో గందరగోళం నెలకొనడంతో సభ వాయిదా పడింది. ఇదే అంశంపై పార్లమెంట్ వెలుపల ప్రియాంకాగాంధీ మీడియాతో మాట్లాడుతూ క్లారిటీ ఇచ్చారు. ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో 'ఓట్ చోరీ' సభలో ప్రధాని మోడీని ఎవరూ దూషించలేదని తెలిపారు. వేదికపై నుంచి నాయకులెవరూ ఏం అనలేదని.. కానీ హాజరైన కార్యకర్తల్లో నుంచి ఒక కార్యకర్త ఆ వ్యాఖ్య చేశారని తమకు తెలిసిందన్నారు. కానీ అది ఎవరు అన్నారో మాత్రం స్పష్టంగా తెలియదని చెప్పారు. అయినా నాయకులు అనని మాటను తీసుకొచ్చి సభలో బీజేపీ రాద్ధాంతం చేయడమేంటి? అని ప్రశ్నించారు. సభ సజావుగా నడవడం ఏ మాత్రం అధికార పార్టీకి ఇష్టం లేదని.. కాలుష్యంపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తే%ొ% పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు మాత్రం.. అనవసరమైన టాఫిక్ తీసుకొచ్చి రగడ సృష్టించారని ఆరోపించారు. కార్యకర్త ఎవరో.. ఏదో అన్నదాన్ని సభలోకి తీసుకురావడమేంటి? అని ప్రశ్నించారు. ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'ఓట్ చోరీ' బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా "మోడీకి సమాధి తవ్వాలంటూ" కార్యకర్తల్లో ఒకరు నినాదాలు చేశారు. ఇదే అంశంపై సోమవారం లోక్‌సభ, రాజ్యసభలో బీజేపీ సభ్యులు ఆందోళనకు దిగారు. రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది.

# ఎస్పీ బాలుకు అసలైన నివాళి అదే

హైదరాబాద్: గాన గంధర్వుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఎస్పీబీతో తనకున్న అనుబంధాన్ని, ఆయన గొప్పతనాన్ని స్మరించుకున్నారు. అశేష ప్రజల అభిమానాన్ని పొందిన గొప్ప వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, బాలసుబ్రహ్మణ్యం కేవలం స్వర సార్వభౌముడు మాత్రమే కాదని, ఆయన గొప్ప సంస్కారవంతుడని, నిరాడంబరుడని కొనియాడారు. ఆయన గాత్రంలో నవరసాలు నాట్యం చేసేవని, ఆయన ఆలపించిన ప్రతీ పాట భావ జలపాతమని అభివర్ణించారు. "సంగీత దర్శకులు, గేయ రచయితలు ఏది కోరుకుంటే అది పలికించే ఒక అక్షయపాత్ర ఆయన గళం. ఎంతో మంది నటుల నటనా శైలికి, వారి హావభావాలకు అనుగుణంగా గాత్రధర్మాన్ని మార్చుకుని పాడటం ఆయనకు మాత్రమే సాధ్యమైంది" అని ప్రశంసించారు. బాలు కేవలం గాయకుడిగానే కాకుండా, డబ్బింగ్ కళాకారుడిగా, నటుడిగా, మార్గదర్శిగా తన బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారని వెంకయ్యనాయుడు గుర్తుచేశారు. ఆయనలో ఒక గొప్ప వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఉన్నారని, 'పాడుతా తీయగా' వంటి కార్యక్రమాల్లో చిన్నారులను ఆయన ప్రోత్సహించిన తీరు అద్భుతమని కొనియాడారు. కేవలం సంగీత పాఠాలే కాకుండా, వారికి జీవిత సత్యాలను బోధిస్తూ, వారిలో సంస్కార బీజాలు నాటేందుకు ప్రయత్నించారని వివరించారు. చిన్నారులకు ఆయన చూపిన మార్గదర్శనం, పెద్దల పట్ల ఆయన చూపిన గౌరవం నేటి తరానికి ఆదర్శనీయమని వెంకయ్యనాయుడు అన్నారు. ఎస్పీబీ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన పాటల రూపంలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు.

# పంచాయతీ ఎన్నికల అనంతరం హింస

బాధితుల కుటుంబసభ్యులు, గ్రామస్థులు ఎల్లారెడ్డి మండల కేంద్రానికి భారీగా చేరుకుని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సర్పంచ్ పాపయ్యతో పాటు అతడి సోదరుడు చిరంజీవులుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలస్థాయి నేత కుర్మ సాయిబాబా అండతో రాజకీయ కక్షతోనే ఈ దాడి జరిగిందని వారు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బాధితులకు మద్దతుగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు చిరంజీవులును అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించి, ఎస్పీ రాజేశ్ చంద్రతో మాట్లాడారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, పెద్దపల్లి జిల్లా అంతర్గాంలో టీటీఎస్ సర్పంచ్ రవికుమార్‌పై దాడి జరిగింది. గ్రామస్థులకు కృతజ్ఞతలు చెప్పేందుకు ఇంటింటికీ తిరుగుతున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కర్రలు, సుత్తితో దాడి చేయడంతో రవికుమార్, వార్డు సభ్యుడు అనిల్ రెడ్డికి గాయాలయ్యాయి. అలాగే ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం ఇటిక్యాల పహాడ్‌లో సర్పంచ్ ఎన్నిక ఫలితాల నేపథ్యంలో మరో ఘర్షణ చోటుచేసుకుంది. స్వతంత్ర అభ్యర్థిగా ఓడిపోయిన నారాబాబు భర్త భీంరావు, గెలిచిన సర్పంచ్ తానుబాయి భర్త పోశెట్టిపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. స్థానికులు భీంరావును బంధించి పోలీసులకు అప్పగించారు.

# ఉపాధి హామీకి కొత్త పేరు

రోజులను వంద నుంచి 125 రోజులకు పెంచారు. 20 ఏళ్ల క్రితం పథకం ప్రారంభించిన నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఇప్పుడు లేవని, మారిన అవసరాలకు అనుగుణంగా సంస్కరణలు అవసరమని చౌహాన్ చెప్పారు. వ్యవసాయ పనుల రద్దీ ఎక్కువగా ఉండే సీజన్‌లో కూలీల కొరతను నివారించేందుకు ఉపాధి హామీ పనులకు హాలీడే ప్రకటించే వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం స్థానిక పరిస్థితులను బట్టి రాష్ట్ర ప్రభుత్వాలే తీసుకునే అధికారం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ నీటి వనరుల పునరుద్ధరణ, కరవు%-%వరదల సమయంలో ప్రత్యేక పనుల ద్వారా ఉపాధి కల్పించడం, వికసిత్ గ్రామ పంచాయత్ ప్రణాళికలో భాగంగా పంచాయతీ అవసరాలకు ఉపాధి హామీని వినియోగించుకునే అవకాశాన్ని కొత్త చట్టం కల్పిస్తుందని మంత్రి వివరించారు. అయితే ఒక్కో రాష్ట్రానికి నిర్దిష్ట పరామితుల ఆధారంగా కేంద్రం నిధులు కేటాయిస్తుందని, ఆ పరిమితిని మించి ఖర్చు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వాలే అదనపు భారాన్ని భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ చట్టం కేంద్ర పథకమే అయినప్పటికీ, అమల్లోకి వచ్చిన ఆరు నెలల్లోగా రాష్ట్రాలు కూడా అనుబంధ ఉపాధి హామీ చట్టాలను రూపొందించాలని బిల్లులో పేర్కొన్నారు. కేంద్ర చట్టానికి అనుగుణంగా రాష్ట్రాల అమలు విధానం ఉండాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. మహాత్మాగాంధీ పేరును తొలగించడంపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బాపూ పేరుతో బీజేపీకి వచ్చిన ఇబ్బంది ఏమిటని కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి ఉల్కా



ప్రశ్నించారు. పథకాన్ని తొలగించడమే మోదీ ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. 150 రోజుల ఉపాధి గ్యారెంటీ ఇవ్వాలని స్థాయీ సంఘం సూచించినప్పటికీ, దాన్ని 125 రోజులకు పరిమితం చేయడంపై కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. గాంధీ పేరు తొలగింపుపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. దేశ చరిత్రలో అత్యంత గౌరవనీయుడైన నాయకుడి పేరును తొలగించడం అనవసరమని వ్యాఖ్యానించారు. ప్రజల దృష్టిని అసలు అంశాల నుంచి మళ్లించేందుకే ఈ మార్పు చేశారని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ విమర్శించారు.

# దేవుడిని విశ్రాంతి కూడా తీసుకోనివ్వరా..?

(మొదటి పేజీ తరువాయి)



ప్రఖ్యాత బంకీ బిహారీ జీ ఆలయంలో దర్శన వేళలతోపాటు సంప్రదాయాల్లో తీసుకువచ్చిన మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సోమవారం ఈ మేరకు స్పందించింది. బంకీ బిహారీ జీ ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు చేశారని, దెహ్రి పూజ వంటి పలు ముఖ్యమైన మతాచారాలను నిలిపివేశారని పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, తన్వి దుబేలు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీల ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. 'సంప్రదాయం, వేడుకల్లో దర్శన వేళలు కూడా ఒక భాగం. భక్తుల దర్శనాల కోసం ఆలయాన్ని తెరిచి ఉంచడం ఎప్పట్నుంచో వస్తున్న సంప్రదాయం. ఆలయ వేళలను మార్చితే, లోపల జరిగే పూజలు, వేడుకల వేళలు కూడా మారుతాయి. తదనుగుణంగా దేవుడి ఉదయం మేల్కొనే వేళ, రాత్రి నిద్రించే వేళలూ మారుతాయి. ఇలా జరగరాదు. తరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని, పవిత్రతను తుచ తప్పక అనుసరించాలి'అని ఈ సందర్భంగా దివాన్ వాదించారు. సెప్టెంబర్‌లో జారీ అయిన ఆఫీసు మెమోరాండం ప్రకారం ఆలయంలో జరిగే ముఖ్యమైన పూజా సంప్రదాయాల్లో మార్పులు తెచ్చారని ఆయన తెలిపారు. ఆలయంలో దర్శన వేళలు పూర్తయ్యాక, ఒక ప్రత్యేక ప్రదేశంలో చేపట్టే దెహ్రి పూజను సైతం రద్దీని నివారించేందుకంటూ రద్దు చేస్తూ తరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని పక్కనబెట్టారని పిటిషనర్లు తెలిపారు. గురు%-%శిష్య పరంపరలో భాగంగా గోస్వామీలు మాత్రమే ఈ పూజా కార్యక్రమాన్ని జరపాల్సి ఉంటుందన్నారు. ఈ వాదలనపై సీజేఐ సూర్యకాంత్ మౌఖికంగా.. 'బంకీ బిహారీ జీ ఆలయంలో మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని నామమాత్రంగా మూసివేస్తున్నారు. అయితే, ఆ వెంటనే దేవుడికి ఒక్క సెకను కాలం కూడా విశ్రాంతినివ్వకుండా, ఇతర విషయాల మాదిరిగానే దేవుడిని కూడా వాడేసుకుంటున్నారు. భారీగా డబ్బు ఇవ్వజూపే ధనవంతుల కోసం ప్రత్యేక పూజలకు అనుమతిస్తున్నారు'అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై సమాధానమివ్వాలని ఆలయ నిర్వహణ కమిటీతోపాటు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. జనవరి మొదటి వారంలో తదుపరి విచారణ చేపడతామని ప్రకటించింది. వాస్తవానికి ఈ ఆలయంలో వేడుకలు, పూజలు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ 1939 నాటి నిబంధనల ప్రకారం జరుగుతోంది. అయితే, 2025లో తీసుకువచ్చిన ఉత్తరప్రదేశ్ శ్రీ బంకీ బిహారీ జీ ఆలయ ట్రస్ట్ ఆర్డినెన్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం మత సంస్థల్లో జోక్యం చేసుకునేందుకు అవకాశ మేర్పడింది. తద్వారా అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగుతోందన్న వాదనలు ఉన్నాయి. దీనిపై ఈ ఏడాది ఆగస్ట్‌లో దాఖలైన పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. వ్యవహారాన్ని అలహాబాద్ హైకోర్టుకే విడిచిపెట్టింది. అదే సమయంలో, హైకోర్టు స్పష్టత ఇచ్చే వరకు ఆర్డినెన్స్‌పై స్టే విధించింది. ఆలయ రోజువారీ వ్యవహారాల పర్యవేక్షణకు అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి అశోక్ కుమార్ సారథ్యంలో కమిటీని నియమించింది.

# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం!

హైదరాబాద్: రాష్ట్రంలో 2029లో జరగనున్న ఎన్నికల్లో పోటీ చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చెప్పారు. సామాజిక తెలంగాణ సాధనే ధ్యేయంగా ఎన్నికల బరిలో నిలవనున్నట్లు తెలిపారు. త్వరలోనే రాజకీయ పార్టీ పెట్టనున్నట్లు వెల్లడించారు. తాను పెట్టబోయే పార్టీకి ప్రజలు సూచించిన పేరునే ఖరారు చేస్తానన్నారు. తన రాజకీయ వ్యూహం, భవిష్యత్ కార్యాచరణ, కాంగ్రెస్ పాలన తీరు, తదితర అంశాలపై 'ఆస్క్ కవిత' పేరుతో సోమవారం ఆమె ఎక్స్ వేదికగా నెటిజన్లతో సంభాషించారు. యువత, మహిళలు వారికి నచ్చిన రంగాల్లో అవకాశాలు పొందాలని కవిత ఆకాంక్షించారు. అదే సమయంలో వారికి రాజకీయ అవకాశాలు కూడా దక్కాలని, అలా కల్పించేందుకు జాగృతి కృషి చేస్తుందని తెలిపారు. కొత్త పార్టీకి సంబంధించి ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2029 ఎన్నికల్లో పోటీ చేస్తామని కవిత చెప్పారు. ప్రజలు సూచించిన పేరునే పార్టీకి పెడతామని, తెలంగాణ సాధికారిత సాధ్యం కావాలంటే మెరుగైన, నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందాలని పేర్కొన్నారు. తెలంగాణలో తల్లితండ్రులు తమ పిల్లల చదువుల కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం రాకూడదన్నారు. ఉద్యోగాలు, నైపుణ్యం, భద్రతలో దేనికి ప్రాధాన్యం ఇస్తారని ప్రశ్నించగా.. యువతకు ఉద్యోగాలు కల్పించడమే తన తొలి ప్రాధాన్యమని బదులిచ్చారు.

# అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు కాలం చెల్లిందని పల్లె ప్రజలు ఓటుతో తేల్చిచెప్పారు: కేటీఆర్

హైదరాబాద్: రెండో దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచక పాలనకు చెంపపెట్టు లాంటివని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో గద్దెనెక్కిందని, ఇప్పుడు ఆ పార్టీకి రాష్ట్రంలో కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ... ప్రభుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో సైతం బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సత్తా చాటారని, ఇందుకు కృషి చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే కాంగ్రెస్ పార్టీకి ఉరితాళ్లుగా మారాయని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ వైఫల్యాలే ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని ఉద్ఘాటించారు.

# పేదల పొట్ట కొట్టడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కుట్రకు తెరలేపిందని రాష్ట్ర మంత్రి సీతక్క తీవ్రంగా విమర్శించారు. పేదల జీవనాధారంగా ఉన్న ఈ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె ఆరోపించారు. ఉపాధి హామీ పథకం పేరుతో పాటు దాని ఆత్మను కూడా మార్చే ప్రయత్నం జరుగుతోందని సీతక్క తెలిపారు. పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా ఆమె అభివర్ణించారు. ఉపాధి హామీ పథకం పట్ల కేంద్రానికి మొదటి నుంచే విముఖత ఉన్నదని, 100 రోజుల ఉపాధి కల్పించాల్సిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని అన్నారు. మోడీ ప్రభుత్వం ఏ ఏడాదీ 42 రోజులకన్నా ఎక్కువ పని దినాలు కల్పించలేదని సీతక్క ఆరోపించారు. ఉపాధి హామీ నిధుల్లో భారీ కోతలు విధించడం వల్ల గ్రామీణ పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. కేంద్రం తన వాటాను 60 శాతానికి మాత్రమే పరిమితం చేసి, మిగిలిన 40 శాతం భారం రాష్ట్రాలపై మోపుతోందని విమర్శించారు.

# ఇకపై ఇంటి నుంచే యూరియా బుకింగ్

కల్పించాలని సూచించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ సమీపంలోని డీలర్‌తో పాటు ఇతర డీలర్ల వద్ద అందుబాటులో ఉన్న యూరియా నిల్వల వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది. రైతు యూరియాను బుక్ చేసిన వెంటనే ప్రత్యేక బుకింగ్ ఐడీ జారీ అవుతుంది. ఆ ఐడీ ఆధారంగా ఎంపిక చేసుకున్న డీలర్ వద్దకు వెళ్లి యూరియాను పొందవచ్చు. బుకింగ్ ఐడీని పరిశీలించిన తరువాతే డీలర్లు విక్రయం చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హెల్ప్‌లైన్ సేవలను అందుబాటులో ఉంచనున్నట్లు మంత్రి తెలిపారు. భూమి పాస్‌బుక్ ఉన్న రైతులతో పాటు ఆధార్ ధృవీకరణ ద్వారా కౌలు రైతులు కూడా ఈ యాప్‌ను వినియోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. సాగు విస్తీర్ణం, పంట రకం ఆధారంగా అవసరమైన యూరియా పరిమాణాన్ని యాప్ స్వయంచాలకంగా లెక్కిస్తుందని వివరించారు. దేశంలో యూరియా అధికంగా వినియోగించే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా ఉందని, ఈ కొత్త విధానం ద్వారా నియంత్రిత వినియోగం సాధ్యమవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. అలాగే ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచడంపై కూడా అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. డిజిటల్ విధానంతో యూరియా పంపిణీ మరింత సులభం, సమర్థవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

వాయిస్ టుడే

మంగళవారం డిసెంబరు 16, 2025

# ప్రశాంతంగా ముగిసిన చిగురుమామిడి మండల సర్పంచ్ రెండో విడత ఎన్నికలు

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

## పోలింగ్ కేంద్రాల్లోకి మీడియాకు అనుమతి నిరాకరణ



చిగురుమామిడి, డిసెంబర్ 15 (వాయిస్ టుడే): మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల రెండో విడత ఎన్నికలు ఆదివారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవికి 75 మంది, వార్డు సభ్యులుగా 467 మంది పోటీ చేయగా, 13 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమవగా, ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. వికలాంగులు, వృద్ధ ఓటర్లకు ఆటోలు, ద్విచక్ర వాహనాలు, వీల్‌చైర్లు ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికలు సజావుగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**

చిగురుమామిడి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియ, సిబ్బంది పనితీరు, ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**పోలింగ్ కేంద్రాల్లోకి మీడియాకు అనుమతి లేనట్లు ఆరోపణ**

పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు మీడియా ప్రతినిధులకు పాసులు జారీ చేయలేదని, అందువల్ల పోలీసులు అనుమతించలేదని విలేకరులు వాపోయారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాకు పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తమైంది. గ్రామాల వారీగా గెలుపొందిన నూతన సర్పంచుల్లో ఇందుర్తి –చింతపూల నరేందర్ (కాంగ్రెస్), ఓగులాపూర్ – గడ్డం రమ–శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), నవాబుపేట – గూళ్ల రజిత–రాజు (కాంగ్రెస్), గాగిరెడ్డిపల్లి –సన్నీళ్ళ కవిత–వెంకటేష్ (బీఆర్ఎస్), కొండాపూర్ – మార్క రాజ్‌కుమార్ (కాంగ్రెస్), లంబాడిపల్లి – కాటం సంపత్ రెడ్డి (కాంగ్రెస్), గునుకులపల్లి –మధుసూదన్ రెడ్డి (బిజెపి), ముదిమాణిక్యం –బోయిని రమేష్ (బీఆర్ఎస్), రామంచ %–% ఒంటెల కిషన్ రెడ్డి (బీఆర్ఎస్), చిన్న మూల్కనూర్ – సాంబారి భారతి (బీఆర్ఎస్), పీచుపల్లి – పీసు సత్యనారాయణ రెడ్డి (బీఆర్ఎస్), సీతారాంపూర్ –గోగూరి లక్ష్మి–మురహరరెడ్డి (కాంగ్రెస్), సుందరగిరి – జంగ శిరీష–వెంకటరమణారెడ్డి (బీఆర్ఎస్), ఉల్లంపల్లి –అలువాల శంకర్ (కాంగ్రెస్), బొమ్మనపల్లి %–% కొంకట మౌనిక–చక్రధర్ (బీఆర్ఎస్), చిగురుమామిడి –ఆకవరం భవాని–శివప్రసాద్ (బీఆర్ఎస్), రేకొండ – అల్లెపు సంపత్ (స్వతంత్ర అభ్యర్థి) లు ఉన్నారు.

# కోరమీసాల వెంకన్న స్వామి ఆశీస్సులతో కొంకట మౌనిక - చక్రధారి సర్పంచ్‌గా ఘనవిజయం



చిగురుమామిడి, డిసెంబర్ 15 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన స్థానిక సంస్థల సాధారణ రెండో విడత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన కొంకట మౌనిక – చక్రధారి సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి అభ్యర్థులపై స్పష్టమైన మెజారిటీతో గెలుపొందిన ఆమె బొమ్మనపల్లిలో విజయదుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొంకట మౌనిక మాట్లాడుతూ, తన విజయానికి చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో వెలసిన శ్రీ కోర మీసాల వెంకన్న స్వామి (శ్రీ వెంకటేశ్వర స్వామి) దివ్య ఆశీస్సులే ప్రధాన కారణమని అన్నారు. ఎన్నికల పోలింగ్‌కు ముందే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందినట్లు తెలిపారు. ఆ దివ్య కృప ఫలితంగానే విజయం తనను వరించిందని పేర్కొన్నారు. గెలుపు సాధించిన అనంతరం మరోసారి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నామని, అనంతరం బొమ్మనపల్లి గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలతో కలిసి విజయోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు వివరించారు. తన విజయానికి కారణమైన స్వామివారి దివ్య కృపకు కృతజ్ఞతగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆమె స్పష్టం చేశారు. భక్తుల కోరికలను తీర్చే కొంగుబంగారంలా వెలుగొందుతున్న స్వామివారు భక్తులను ఎల్లప్పుడూ దీవిస్తూ ఆదుకుంటారని ఆమె విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అలాగే తనను సర్పంచ్‌గా గెలిపించిన బొమ్మనపల్లి గ్రామ ప్రజలకు, ఎన్నికల విజయానికి అహర్నిశలు కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానని, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పారదర్శకంగా, ప్రజల భాగస్వామ్యంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

# అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

## నూతన సర్పంచులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు



తిమ్మాపూర్, డిసెంబర్ 15(వాయిస్ టుడే):గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులు అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హితవు పలికారు.మానకొండూర్ నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు,వార్డు సభ్యులు ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చినప్పుడు వారిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గెలుపొందిన సర్పంచులు,వార్డు సభ్యులు ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడాలన్నారు.ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్యం,డ్రైనేజీ వ్యవస్థ,మంచినీరు,విద్యుత్ వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. గ్రామాభివృద్ధితోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినప్పుడు వారి అభిమానాన్ని చూరగొంటారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే కైవసం చేసుకున్నారని ఆయన చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో లబ్ధిపొందడం వల్లనే ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టంగట్టారన్నారు.ఇదే హవా మూడో విడత ఎన్నికల్లోనూ కొనసాగుతోందని ఆయన చెప్పారు.కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం మెండని, అందుకే పలు గ్రామాల్లో ఇద్దరు, ముగ్గురు కాంగ్రెస్ మద్దతుదారులు పోటీ పడ్డారని,ఈ కారణంగానే ఆయా గ్రామాల్లో గెలుపు చేజారిపోయిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,ఇల్లంతకుంట, బెజ్జంకి,మానకొండూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,ముక్కిస రత్నాకర్ రెడ్డి, నందగిరి రవీంద్రచారి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు,ఊట్కూరి వెంకటరమణారెడ్డి,గుడిసె అయిలయ్య,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,గోపు మల్లారెడ్డి,కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి సంధ్య, బి.రాఘవరెడ్డి,ఐరెడ్డి మహేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్,చింతల లక్ష్మారెడ్డి,పోలు రాము,రమేశ్,గట్టు తిరుపతి,మధుకర్ రెడ్డి,గూడెల్లి శ్రీకాంత్,బైర సంతోష్, కంకణాల రాంప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి కవ్వ పద్మ,చింతల పద్మ,నేరేళ్ల విజయ్ గౌడ్,ఎస్.రమేశ్,నవీన్ రెడ్డి,బుర్ర శ్రీధర్, రెడ్డి,మాడ తిరుపతిరెడ్డి,తాళ్లపల్లి సంపత్ గౌడ్,హరీష్,మీస సత్యనారాయణ,పాకాల వందన, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,నల్ల శ్రీనివాస్ రెడ్డి,ముస్కుల శ్రీనివాస్ రెడ్డి,ఆర్ తిరుమల్,సాయిరి దేవయ్య,రామిడి తిరుపతి ,శ్రీకాంత్ గౌడ్,వేగోళం శ్రీనివాస్ గౌడ్,అచ్యుత్ గౌడ్,టేకుమల్ల అంజయ్య పాల్గొన్నారు.

# కిసాన్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలనీ బిజెపి నేత సోమిడి వేణు ప్రసాద్ పొర్లు దండాలు

## మా కిసాన్ నగర్ అభివృద్ధి లో వెనుకబడిపోయింది

## బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్

కరీంనగర్, డిసెంబర్ 15(వాయిస్ టుడే):కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని మూడో డివిజన్ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి కోసం,డివిజన్ పరిధిలోని రోడ్లు ,డ్రైనేజీ ల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక బిజెపి నేత సోమిడి వేణు ప్రసాద్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కిసాన్ నగర్ బీడీ కంపెనీ నుండి మీ సేవ వరకు సోమిడి వేణు మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి అని పోర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమిడి వేణు మాట్లాడుతూ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి విషయంలో గత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు.జిల్లా అధికారులకు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు,ప్రజా ప్రతినిధులకు అనేకమార్లు ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం వినతి పత్రాలు సమర్పించిన సమస్యలను పరిష్కరించుదామన్న ఆలోచన చేయలేదన్నారు. డివిజన్ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.డివిజన్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. వర్షాకాలంలో ఇక్కడి ప్రాంతంలోని రోడ్లు,మురికి కాలువల పరిస్థితి దారుణంగా మారి, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారవుతున్నాయన్నారు. ఎన్నోమార్లు వినతి పత్రాలు సమర్పించిన




ఫలితం లేకపోవడంతోనే,బిజెపి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ప్రజలు తీవ్రంగా ఇక్కడి ప్రాంతంలో ఎదుర్కొంటున్న ప్రధాన రోడ్లు,డ్రైనేజీ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించి డివిజన్ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. బిజెపి నాయకులు మెంగని రాజయ్య,బండిపల్లి సంజీవ్, గాలి సురేష్, కళ్యాణ్, సుమన్ చాడ ఆనంద్ మేకల సాయి,కార్యకర్తలు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# విలాసాగర్ సర్పంచిగా ఏనుగుల కనకయ్య ఘనవిజయం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసిన ఏనుగుల కనకయ్య

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 15 : బోయినపల్లి మండలం పరిది లో ఆదివారం నిర్వహించిన స్థానిక సంస్థల సాధన రెండో విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విలాసాగర్ సర్పంచ్ గా పోటీ చేసిన ఏనుగుల కనకయ్య ప్రత్యర్థి అభ్యర్థులపై స్పష్టమైన మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను నూతన వార్డు మెంబర్ లతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏనుగుల కనకయ్య తో పాటు వార్డు సభ్యుల ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

# బోయినపల్లి సర్పంచ్‌గా నల్లమోహన్ భారీ మెజారిటీతో గెలుపు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 15 : బోయినపల్లి మండలంలో ఆదివారం జరిగిన రెండవ సాధారణ స్థానిక సంస్థల రెండవ విడత ఎన్నికల్లో బోయినపల్లి సర్పంచ్ గా నల్లమోహన్ ఘనవిజయం సాధించారు. ప్రత్యర్థులపై భారీ మెజారిటీ సాధించడం తో బోయినపల్లిలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా అభిమానులు టాపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు .అనంతరం వార్డు సభ్యులు ఉప సర్పంచ్ గా ఎన్నుకున్న మెరుపుల చందన వార్డు సభ్యులతో , గ్రామస్తులతో కలిసి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తన గెలుపునకు తన వెన్న అంటూ ఉండి కృషిచేసిన యువకులకు మహిళలకు , గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం

## కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు



జమ్మికుంట డిసెంబర్ 15 (వాయిస్ టుడే): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17, 2025న బుధవారంనాడు జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్., భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(%దీచీూ%) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది. ఈ ఉత్తర్వులు 15-12-2025 సోమవారం సాయంత్రం 5:00 గంటల (17:00 ) నుండి తేదీ: 17-12-2025 బుధవారం రాత్రి 11:59 గంటల (23:59) వరకు అమలులో ఉంటాయి. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# జిల్లెల గడ్డ సర్పంచి అభ్యర్థిగా లావుడ్య స్వరూప

## నిజాయితీ నిస్వార్థ సేవకు పట్టం కట్టండి...

## అభివృద్ధి సమాజ సేవ నిత్యం ప్రజలతో మమేకం



వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 16 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ గ్రామ సర్పంచ్ గా లావుడ్యా స్వరూప పోటీచేస్తున్నారు. ఈ సందర్భంగా ( ఎ ౕ చ ా ం ౕ ం ల ో దూసుకుపోతున్నారు.గెలుపు దిశగా ప్రయాణిస్తున్నారు. అనంతరం అభ్యర్థి స్వరూప మాట్లాడుతూ గతములో బడ్జెట్ లేక ఆగిపోయిన బీసీ కాలనీ వాగు పై వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని, గాడిదలలోద్దికి కట్ట ఎత్తు పెంచి మత్తడి కట్టించడం గ్రామంలో దుర్గామాత దేవాలయం నిర్మాణం, క్రైస్తవ సోదరులకు స్థల పరిశీలన చేసి చర్చి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు, ఎస్సీ కాలనీ నుండి బతుకమ్మ కుంట వరకు కరెంటు లైన్ వేయించడం, బతుకమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టించి సెంట్రల్ లైట్ ఏర్పాటు చేయిస్తామన్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానన్నారు,స్కూల్ నుండి మైసమ్మ వాగుపై కల్వర్టు నిర్మాణం చేయిస్తానన్నారు,మెత్తలకుంట కట్ట వేయించి మరమ్మత్తులు చేయించడం లాంటి పనులు అమలు చేస్తామని అన్నారు. జిల్లలగడ్డ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో గతంలో సర్పంచ్ గా గెలిచినానని అందుకు గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా నెరవేర్చానన్నారు. కొన్ని అభివృద్ధి పనులు కోవిడ్ వల్ల ఆగిపోవడంతో ఆన్ లైన్ లో మాత్రం నమోదు చేయించామని అన్నారు. మళ్లీ గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని గ్రామంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం సిసి రోడ్లు మురికి కాలువలు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి పింఛన్లు ఇప్పిస్తామని అన్నారు. ప్రతిపక్షాల మాటలు వినవద్దని ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.లావుడ్యా వీరన్న నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిండిపించామని నిరుద్యోగ యువకులను ఎందరినో ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించామన్నారు. పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపు కాంగ్రెస్-బెదిరింపుల వైపు బీఆర్ఎస్

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి,అభివృద్ధికి సహకరించండి**

**కార్యకర్తలకు అండగా నేనున్నా..**

**హుజురాబాద్,వీణవంక,ఇల్లందుకుంట,జమ్మికుంట మండలాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్**

**ఈ ప్రాంతం కాదని వెళ్ళిన వ్యక్తికి ఓటేద్దామా?**

**ఆలోచించండి,కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి**




హుజురాబాద్ డిసెంబర్ 15 (వాయిస్ టుడే): ఈ నెల 17న జరిగే మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని తద్వారా గ్రామాల అభివృద్ధికి తాము మరింత తోడ్పడతామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజూరాబాద్ మండలంలోని మాందాడిపల్లి, రాజపల్లి, పోతిరెడ్డి పేట,జూపాక,జమ్మికుంట మండలంలోని మడిపల్లి,వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు,గ్రామస్థులు బాణాసంచాతో,డప్పు చప్పుళ్ళతో,మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికలు రాగానే అభివృద్ధి గురించి బీఆర్ఎస్ పార్టీ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని,బెదిరింపు రాజకీయాలు చేయడం తప్పు,కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏం లేదని,కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని అండగా నేనున్నా అని తెలిపారు.ఈ ప్రాంతంలో ఒకసారి ఓడిపోతే వెంటనే పక్క ప్రాంతానికి వెళ్ళిన నాయకుడు మనకు అవసరమా అని ప్రశ్నించారు?2 ఏళ్లలో తట్టెడు మట్టి తీయని కౌశిక్ రెడ్డి రాబోయే మూడేళ్లలో ఏం చేస్తాడని,కౌశిక్ రెడ్డికే దిక్కు లేదు అలాంటప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ఏం ఉపయోగం ఉంటుందని,ఉరికి మంచి చేసే నాయకులను ఎన్నుకోవాలని అప్పుడే ఊరు అభివృద్ధి జరుగుతుందని అన్నారు.బుధవారం పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీల వర్షం.. అమల్లో శూన్యం

**బీజేపీ-కాంగ్రెస్ పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలి**

**గ్రామల అభివృద్ధి నా బాధ్యత: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**



హుజురాబాద్ డిసెంబర్ 15 (వాయిస్ టుడే): ఎన్నికల ముందు ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కదాన్ని కూడా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు 420 హామీలు ఇచ్చి, 420లా వ్యవహరిస్తున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం హుజురాబాద్, జమ్మికుంట మండలం, వీణవంక మండలలో వెంకట్రావుపల్లి, రంగాపూర్ ,చెల్పూర్ ,నాగంపేట ,నర్సింగాపూర్ ,చల్లూర్ గ్రామలలో నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసాధ్యమైన, అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పాలన మొదలైన నాటి నుంచి రాష్ట్ర ప్రజలకు కష్టాలే మిగిలాయని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో రైతును రాజుగా చేసి, తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపించారని గుర్తు చేశారు. దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రైతాంగాన్ని బలోపేతం చేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటినీ నిలిపివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పథకాలన్నీ బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించినవేనని స్పష్టం చేశారు. కళ్యాణ్ లక్ష్మి పథకంలో లక్ష 16 వేల రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం కూడా రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500, గ్యాస్ సిలిండర్‌పై రూ.500 సబ్సిడీ, వికలాంగులకు రూ.6000, వృద్ధులకు రూ.4000 ఇస్తామని చెప్పి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామలలో బీఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్‌ను గెలిపిస్తే మిగిలి ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా తీసుకుంటానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం

వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 15 : రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ ఖాతం అయ్యింది.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి రెండవ విడుత లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది..మూడో విడత గౌరవ పరంగా గెలవాలని కేటిఆర్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు..కేటీఆర్ కేవలం పరువు కోసం ఆత్మీయ సమ్మేళనం పెట్టుకున్నాడు.మూడో విడుత జరిగే ఎన్నికల ప్రచారంలో కోసమే కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశాడు.జిల్లాలో 80 దాటలేదు 60 దగ్గరే బిఆర్ఎస్ ఆగింది.కానీ కేటీఆర్ మాత్రం 83 స్థానాలు గెలిచాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు.జిల్లాలో 83 సీట్లు గెలిచామంటున్నావు, పేర్లు చెప్తావా కేటీఆర్.ఎన్నికల్లో గెలువ లేక తప్పడు అంకెల గారడీతో కేటిఆర్ పరవు నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నాడు.నీ నియోజకవర్గంలో ఒక్క సీటు ఎక్కువ గెలిచి పరువు కాపాడుకో.



**మూడు విడుతల అయ్యాక ఆత్మీయ సమ్మేళనం పెట్టుకోవాలి.**

కానీ రెండు విడుతల్లో పోయిన పరువు కాపాడుకోవడం కోసం కేటిఆర్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు..కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి..రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదిస్తుస్తే కేటీఆర్ చూస్తూ ఓర్వలేక పోతున్నారు..

**2009 లో కేటీఆర్ నువ్వు గెలిచింది కేవలం 175 ఓట్ల తేడాతో ఆది మరిచిపోకు**

నేను ఓడిన గెలిచిన ప్రజల మధ్యే ఉన్నాను.మీలాగా ప్రజలను విడిచి పట్టణంకి పారిపోలేదు.. యువరాజుగా చక్రం తిప్పిన నువ్వు 2023 ఎన్నికల్లో నీకు మెజారిటీ ఎందుకు తగ్గింది. మీ బిఆర్ఎస్ పార్టీలో ఇంకా ఎవరు ఉంటారు.మీ స్వంత చెల్లె మీ పార్టీని వదిలు పోయింది.. కవిత కామెంట్స్ కే సమాధానం చెప్పుకోలేకపోతున్నావు. మీలాగా సర్పంచ్ లను ఇబ్బందులకు గురిచేయం. కెటిఆర్ ఫ్రస్టేషన్ లో ఏదో మాట్లాడుకుంటున్నాడు.నీవు యువరాజుగా ఉన్నప్పుడే నీ మెజారిటీ 89 వేల నుండి 27 వేలకు దిగజారింది.కేటీఆర్ హత్య రాజకీయాలపై మాట్లాడడం హాస్యాస్పదం..వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయకుని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే, చంపడానికి యత్నిస్తున్న మీరు హత్యా రాజకీయాల గూర్చి మాట్లాడతారా,ఒక దళిత నాయకునిపై దాడి చేసింది మీ బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది అనే అక్కసుతో కదా కేటీఆర్ ఇంకా మీరు హత్య రాజకీయాలపై మాట్లాడుతున్నార..???రాష్ట్రంలో ఖతమైంది బిఆర్ఎస్ పార్టీ. గ్రామాల్లో సర్పంచ్ లు ప్రమాణ స్వీకారం చేయలేదు ఇంకా మూడవ విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి కాలేదు కానీ కేటీఆర్ కు అప్పుడే లీగల్ సెల్ ఏర్పాటు చేస్తాను అంటున్నారు.. భూ కబ్జాలపై మీ చెల్లి వేసిన ప్రశ్నల వర్షానికి సమాధానం చెప్పు.లీగల్ సెల్ పార్టీని కాపాడుకోవడానికే.అధికారం అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు వేధించారు.

రెండు విడతల్లో రాష్ట్రంలో జిల్లాలో కాంగ్రెస్ దే హవా. మీ ఇంటి పత్రికలో రాయకుంటే మేము ఏం చేస్తాం.. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు..మొదటి రెండు దశల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ దుందుభి మోగించారు..వేములవాడ నియోజకవర్గంపరిధిలో మీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి స్వంత ఊరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు.. బీజేపీ అభ్యర్థి స్వంత ఊరిలో,గత మీ పార్టీ ఎమ్మెల్యే ఊరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచారు%ॐ%ఎనిమిది లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని పెట్టిపోయావు.మీరు పదేళ్ళలో పది రేషన్ కార్డులు ఇవ్వలేదు. మొదటి, రెండో దశల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించింది, మూడవ దశలో కూడా మేమే మెజారిటీ స్థానాలు సాధిస్తాం.మీ ప్రభుత్వం బకాయిలు చెల్లించింది కాంగ్రెస్ ప్రభుత్వం..ప్రజాస్వామ్యలో ఎన్నికల వరకే రాజకీయాలు. మీరు చేసిన రుణమాఫీ మిత్తులకే సరిపోయింది.8 లక్షల కోట్ల అప్పు పెట్టిన అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు వెళ్తున్నాం. అంకెల గారడితో ప్రజలను మభ్యపెడుతున్నారు.మూడో విడతలో కూడా కాంగ్రెస్ దే పైచేయి.అబద్ధపు ప్రచారాలు సరికాదు కేటీఆర్.. అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జిల్లెల గడ్డ సర్పంచి అభ్యర్థిగా లావుడ్య స్వరూప

**నిజాయితీ నిస్వార్థ సేవకు పట్టం కట్టండి...**

**అభివృద్ధి సమాజ సేవ నిత్యం ప్రజలతో మమేకం**




వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 16 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ గ్రామ సర్పంచ్ గా లావుడ్యా స్వరూప పోటీచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు.గెలుపు దిశగా ప్రయాణిస్తున్నారు. అనంతరం అభ్యర్థి స్వరూప మాట్లాడుతూ గతములో బడ్జెట్ లేక ఆగిపోయిన బీసీ కాలనీ వాగు పై వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని, గాడిదలలోద్దికి కట్ట ఎత్తు పెంచి మత్తడి కట్టించడం గ్రామంలో దుర్గామాత దేవాలయం నిర్మాణం, క్రైస్తవ సోదరులకు స్థల పరిశీలన చేసి చర్చి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు, ఎస్సీ కాలనీ నుండి బతుకమ్మ కుంట వరకు కరెంటు లైన్ వేయించడం, బతుకమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టించి సెంట్రల్ లైట్ ఏర్పాటు చేయిస్తామన్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానన్నారు,స్కూల్ నుండి మైసమ్మ వాగుపై కల్వర్టు నిర్మాణం చేయిస్తానన్నారు,మెత్తలకుంట కట్ట వేయించి మరమ్మత్తులు చేయించడం లాంటి పనులు అమలు చేస్తామని అన్నారు. జిల్లలగడ్డ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో గతంలో సర్పంచ్ గా గెలిచినానని అందుకు గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా నెరవేర్చానన్నారు. కొన్ని అభివృద్ధి పనులు కోవిడ్ వల్ల ఆగిపోవడంతో ఆన్ లైన్ లో మాత్రం నమోదు చేయించామని అన్నారు. మళ్లీ గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని గ్రామంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం సిసి రోడ్లు మురికి కాలువలు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి పింఛన్లు ఇప్పిస్తామని అన్నారు. ప్రతిపక్షాల మాటలు వినవద్దని ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.లావుడ్యా వీరన్న నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిండిపించామని నిరుద్యోగ యువకులను ఎందరినో ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించామన్నారు. పాల్గొన్నారు.



## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

కరీంనగర్, డిసెంబర్ 15(వాయిస్ టుడే):జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు.అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు,పోస్టల్ బ్యాలెట్ల తరలింపు,ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.



## సిపిఎం అభ్యర్థి వంకుడోత్ కోబాల్‌ను గెలిపించండి

## ::: సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 15 : లక్ష్మీదేవి పల్లి మండలం బావోజీ తండా గ్రామపంచాయతీలో సిపిఎం పార్టీ అభ్యర్థి ధారావత్ వెంకన్నను గెలిపించాలని ఈరోజు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. పార్టీ నాయకులు, స్తానిక ప్రజలు వాంకుడోత్ కోబల్ గెలుపు కోసం రింగు గుర్తుకు ఓట్లను వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిజాయితీపరుడు నిరంతరం ప్రజల కోసం ,యువకుల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న వంకుడోత్ కోబల్ ని గెలిపించాలని ,గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకారం అందించాలని, స్వార్థపూరిత రాజకీయాలను ఓడించాలని ఇంటి ఇంటికి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. దొరల భూముల నుండి విముక్తి కోసం దశల వారీగా పోరాటం చేసి, అగ్ర కులానికి చెందిన పట్టాదారుల నుండి హక్కు పత్రాలు సాధించుకున్న చరిత్ర సిపిఎం కు మాత్రమే ఉందన్నారు. రైతుల భూములకు పట్టాలు సాధించాలంటే సిపిఎం పార్టీని గెలిపించాలని దొరల కింద ఉన్న భూములను సిపిఎం పార్టీ ఫలితంగానే కొన్ని సాధించుకున్నామని మరికొన్ని పట్టాలు సాధించాలంటే సర్పంచ్ గా కోబాల్ ను గెలిపించుకోవాలని ఆయన అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా సిపిఎం పార్టీ అండగా ఉంటుందని నిజాయితీగా పని చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, స్తానిక సిపిఎం, నాయకులు వాంకుడోత్ అమర్ సింగ్, నాయకులు తేజవత్ వెంకన్న, సురేష్, శ్రీను వార్డు కు పోటీ చేస్తున్న అభ్యర్థులు , సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించారు.



## జిల్లెల గడ్డ సర్పంచి అభ్యర్థిగా లావుడ్య తిరుపతి నాయక్

**నిజాయితీ నిస్వార్థ సేవకు పట్టం కట్టండి**

**అభివృద్ధి సమాజ సేవ నిత్యం ప్రజలతో మమేకం**

వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 16 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ గ్రామ సర్పంచ్ గా లావుడ్యా తిరుపతి నాయక్ పోటీచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు.గెలుపు దిశగా ప్రయాణిస్తున్నారు. అనంతరం అభ్యర్థి తిరుపతి నాయక్ మాట్లాడుతూ గతములో బడ్జెట్ లేక ఆగిపోయిన బీసీ కాలనీ వాగు పై వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని, గాడిదలలోద్దికి కట్ట ఎత్తు పెంచి మత్తడి కట్టించడం గ్రామంలో దుర్గామాత దేవాలయం నిర్మాణం, క్రైస్తవ సోదరులకు స్థల పరిశీలన చేసి చర్చి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు, ఎస్సీ కాలనీ నుండి బతుకమ్మ కుంట వరకు కరెంటు లైన్ వేయించడం, బతుకమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టించి సెంట్రల్ లైట్ ఏర్పాటు చేయిస్తామన్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానన్నారు,స్కూల్ నుండి మైసమ్మ వాగుపై కల్వర్టు నిర్మాణం చేయిస్తానన్నారు,మెత్తలకుంట కట్ట వేయించి మరమ్మత్తులు చేయించడం లాంటి పనులు అమలు చేస్తామని అన్నారు. జిల్లలగడ్డ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో గతంలో సర్పంచ్ గా గెలిచినానని అందుకు గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా నెరవేర్చానన్నారు. కొన్ని అభివృద్ధి పనులు కొన్ని కారణాలవల్ల ఆగిపోయాయనిమళ్లీ గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని గెలిపిస్తేగ్రామంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం సిసి రోడ్లు మురికి కాలువలు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి పింఛన్లు ఇప్పిస్తామని అన్నారు. ప్రతిపక్షాల మాటలు వినవద్దని ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తిరుపతి నాయక్ మంచి వ్యక్తి అని ఎవరికి ఏ ఆపద వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటారని గ్రామంలో ఎవరిని అడిగిన ప్రజలు అందుబాటులో ఉంటారని గంటపదంగా చెబుతున్నారు. ఏ నోట విన్న తిరుపతి నాయక్ ఏ మాట విన్న తిరుపతి నాయక్ తిరుపతి నాయకునుఅత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు చెప్తున్నారు తిరుపతి నాయక్ గెలిపిస్తే ప్రజలు మంచి చేస్తారని వారువిశ్వసిస్తున్నారు.

# జీహెచ్ఎంసీలో విలీనమైన మేడ్చల్ నియోజకవర్గంలో డివిజన్లు పెంచాలి

**వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు.**

**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**





జీహెచ్ఎంసీ కమిషనర్ కర్నన్ ను కలిసి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 15 మేడిపల్లి : జీహెచ్ఎంసీలో విలీనమైన మేడ్చల్ నియోజకవర్గంలో జనాభా విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు డివిజన్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ శ్రీధర్ బాబు, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్నన్ ను కలిసి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ,డివిజన్ల సంఖ్య పెరిగితే ప్రజాసమస్యలపై త్వరితగతిన స్పందించడానికి, పాలన మరింత సమర్థవంతంగా సాగడానికి అవకాశం ఉంటుందని వారు వివరించారు. మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, మేడ్చల్ మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్, పలువురు మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కవిత చేసిన ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ, ఐడిపిఎల్ భూములపై సర్వేచేయాలి

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్



కూకట్ పల్లి: డిసెంబర్ 15(వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రపంచ దృష్టిని ఆకర్షించే రెండు అద్భుతాలు రాష్ట్రంలో జరిగినాయని, తెలంగాణ ప్రజలందరూ గ్లోబల్ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా కూడా హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్కసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అద్భుతమైన ఏర్పాట్లు చేసిందన్నారు. హైదరాబాద్ నగరంలో రోజు రోజుకీ పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని, భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా మరో కొత్త నగరాన్ని నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది అన్నారు. నగరం ఆధునిక సాంకేతికతలతో, ప్రపంచ స్థాయి మౌలిక సదుపా యాలతో విస్తృత ఉపాధి అవకాశాలతో యువతకు ఆశాజ్యోతి గా నిలవాలని, అందుకే సంపూర్ణ ప్రణాళికతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సరికొత్త చరిత్ర సృష్టిస్తోందనీ తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్‌తో పాటు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మకమైన పాలసీలు.. ఇప్పుడు ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో మూడు అగ్రశ్రేణి బహుళజాతి కంపెనీలు తమ జీసీసీ కేంద్రాలను నగరంలో ఏర్పాటు చేయనున్నాయి. ఈ పెట్టుబడుల ప్రవాహం స్థానికంగా వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా.. స్థిరాస్తి రంగానికి కూడా బలాన్ని అందిస్తోంది అన్నారు." గోట్ ఇండియా ట్రిప్ " అనేది గ్రోత్ అంటేనే గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అది ఒక ప్రైవేట్ కార్యక్రమం. ఆ కార్యక్రమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక అవకాశంగా ఉపయోగించుకొన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, విద్యార్థుల, క్రీడాకారుల భవిష్యత్తు కోసం అని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టే, పెద్ద ఎత్తున ఈ ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతించారు, హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ఐడిపిఎల్ భూముల గురించి వచ్చింది భూముల గురించి మేము చెప్తున్నామని, బాలానగర్ డివిజన్ పరిధిలోని ఐడిపిఎల్ భూముల్లో కూడా ఆ ఐడిపిఎల్ భూములు ఇప్పుడు ఇందిరానగర్ కాలనీ ఉందని అక్కడ దాని గురించి కూడా కొంచెం చెప్పాలని, ఎందుకంటే కూకట్ పల్లి నియోజకవర్గం ఐడిపిఎల్ భూముల గురించి కవిత చెప్పారు కదా, మీ దాని గురించి ఎలా ఇచ్చారో, వీటి మీద ఎమ్మెల్యే కృష్ణారావు మీద అన్ని ఆధారాలు బయట పెడతన్నారు. నేనే బాధితుడిని దానికి ఇలాంటివి ఎన్ని ఎమ్మెల్యే వారి షాడో చేసింది ఎంత అవినీతి, అక్రమాలు ఎన్ని ఉన్నాయో ఇవన్నీ కూడా బయటికి రావాల్సిన అవసరం ఉంది. కూకట్ పల్లి నియోజకవర్గం ఐడిపిఎల్ భూముల గురించి, కవిత చెప్పింది వాస్తవం కొంత, అవాస్తవం కొంత ఉంది. ఈస్ట్ సైడ్ అంతా ఐడిపిఎల్ భూమి ల్యాండ్ కాంపౌండ్ ఉంటది. వాళ్ళేం కబ్జా పెట్టలేదు వాళ్ళు 40 సంవత్సరాల నుంచి అక్కడ నివాసం ఉంటున్న గుడిసె వాసులు, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, అంతకు ముందు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంతకు ముందు ముఖ్యమంత్రి అయిన మొన్న కేసీఆర్ అయినా ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అక్కడ అభివృద్ధి ఏమి జరగలేదు కానీ రేవంత్ రెడ్డి మొన్న పార్లమెంట్ సభ్యుడుగా గెలిచిన రోజు నేనే ప్రత్యక్ష సాక్ష్యంగా అక్కడ తీసుకెళ్తే న్యాయం చేద్దామని, వీళ్ళంతా మొత్తం పాలమూరు జిల్లా నుంచి బతకడానికి వచ్చినోళ్లే పాలమూరు వాసులు అక్కడంతా వీళ్ళకి న్యాయం చేయాలని ఆనాటి మా పార్లమెంట్ సభ్యుడు ఈనాటి ముఖ్యమంత్రి ఆయన గెలిచిన మొట్టమొదటి ఎంపీ ఫండ్స్ నుంచి ఆ బస్తీలో ఫస్ట్ టైం ఇందిరానగర్ బస్తీలో ఫస్ట్ టైం ప్రభుత్వ నిధులతో కార్యక్రమాలు మొదలు పెట్టాం మా ముఖ్యమంత్రి నాయకత్వంలోఆ రోజు నుంచి తర్వాత ఎమ్మెల్యే కొన్ని ఫండ్స్ ఇచ్చి మొత్తం రోడ్స్, డ్రైనేజ్, పనులు అయ్యాయి. వాళ్ళు కబ్జా పెట్టడానికి అక్కడకి పోలేదు, పక్కకు జరగలే వాళ్ళు గుడిసెల్లో వాళ్ళే ఉన్నారు. ఇప్పుడు కవితమ్మ ఎమ్మెల్యే గారి గేమ్ లో అక్కడ డెవలప్మెంట్స్ అన్నీ ఆపేశారు. మీరు మీరు కొట్టుకోండి మాకేం అభ్యంతరం లేదు కానీ ఆ డెవలప్మెంట్ దాంట్లో రావద్దు అని కోరుకుంటున్నాం. ఎందుకంటే ఆ రోజు ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యుడుగా ఆ నిధులు ఇచ్చిన రోజు ఆయన జీహెచ్ఎంసి కౌన్సిల్ లో కూడా మాట్లాడాడు. ఆ నిధులు పర్యవేక్షించడానికి మాలాంటి వాళ్ళని ప్రత్యేకంగా పెట్టాడు. అవన్నీ ఆరోజు సద్వినియోగం అయ్యేలాగా చేశాం. మేము ఎమ్మెల్యే గారికి ఇక్కడి నుంచి ఛాలెంజ్ చేస్తున్నాం ఎమ్మెల్యే గారు మీరు అదే గేమ్ లో భాగంగానే అక్కడ వర్క్ ఆపేశారు మాకు తెలుసు ఆ విషయం. మీకు ఛాలెంజ్ కాదు, మీకు విన్నవిస్తున్నాం. మీ దగ్గర ఉన్న ఆధారాలన్నీ బయట పెట్టాలని ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి అవినీతి పరుల భరతం పట్టే సమయం ఆసన్నమయిందని, ఇదంతా ఒక్కడే కాదు, మీ ప్రభుత్వం ఉన్న 10 సంవత్సరాల్లో మీ దగ్గర నుంచి మీ అన్న దగ్గర నుంచి మీ బావ దగ్గర వరకు ఈ వందల ఎకరాల భూములు ఎలా వచ్చినయి, వందల ఎకరాల భూములు ఎలా కబ్జా పెట్టారు అని, వీళ్ళ ఆస్తులు ఏంది 2009లో వీళ్లకు ఎంత ఆస్తులు ఉన్నాయి. 2014లో ఎమ్మెల్యే అయ్యాకనేటి పరిస్థితి ఏందని వీళ్ళందరికీ ఇన్నిన్ని లక్షల కోట్ల రూపాయలు, వందల ఎకరాల భూములు ఎలా వచ్చినయి, ఇన్ని బిల్డింగులు ఎలా వచ్చినయి ఇంత ఇన్కమ్ ఎట్లా అయ్యింది. ఆ రోజు ఇన్కమ్ టాక్స్ ఏంది ఈరోజు ఇన్కమ్ టాక్స్ ఏంది నివేదికలు ఇవ్వండి. సమగ్ర విచారణ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మా ఎమ్మెల్యే మీద కూడా సమగ్ర విచారణ చేయాలి. మీ హయాంలో 10 సంవత్సరాల్లో ఉన్న చెరువుల కబ్జాలు, నాలాలు బయటికి తీయాలి. నేనే బాధితుడిని అని చెప్పా మీకు ఇంతకుముందు వీటన్నిటికీ మేము విచారణ జరగాలి. అప్పుడున్న కబ్జాలు, ఇప్పుడున్న కబ్జాలు, అప్పుడున్న అక్రమ కట్టడాలు, పార్కుల కబ్జాలు, నాలాల కబ్జాలు, చెరువుల కబ్జాలు అన్నీ బయటికి రావాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ఈ రోజు ఆ అవకాశం టైం వచ్చింది బయటికి రావాల్సిన పని వచ్చిందని అన్నారు. ఇలా దుర్మార్గమైన ఆటలు కట్టించే టైం వచ్చింది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకుని, ఎమ్మెల్యేపై మరియు ఇందులో ప్రమేయం ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు



కూకట్ పల్లిబీ డిసెంబర్ 15(వాయిస్ టుడే) : ఉక్కుమనిషి శ్రీ సర్ పటేల్ 75వ వర్ధంతి సందర్భంగా భారత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం చేయనాటికి నో సంస్థానాల ఆధీనంలో పరిపాలించబడుతూ ముక్కలు ముక్కలుగా ఉండటానికి చూసి అలా కాదు భారతదేశం ఏక ఖండంగా ఉండాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ సంస్థానాలన్నిటినీ కూడా భారతదేశంలో విలీనం చేసి అఖండ భారతాన్ని మనకి అందించారన్నారు. హైదరాబాద్ ప్రాంతంలో నిజాం నిజాం సంస్థానాన్ని కూడా భారతదేశంలో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ ది. నీటి తరం రాజకీయ నాయకులకు గాని యువతకు గాని సర్దార్ వల్లభాయ్ పటేల్ సదా ఆదర్శనీయులని నాగిరెడ్డి పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ మూర్తి, వెంకటేష్ యాదవ్ , అప్నా బజార్ నరేష్, జగదీష్, శ్రీను, నాగేశ్వరరావు, మధుసూదన్ రావు, సాంబశివరెడ్డి, కవిత, మరియు తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ల పునర్విభజనలో శాస్త్రీయత ఎక్కడ

## ::: మాధవరం కాంతారావు

కూకట్ పల్లిబీ డిసెంబర్ 15(వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత పాటించకుండా, పాలనా సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకోకుండానే జీహెచ్ఎంసీ ప్రాంతాన్ని 300 వార్డులుగా విభంజించడాన్ని జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తీవ్రంగా ఖండించారు, ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి సోమవారం మూసాపేట్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కు పలు అభ్యంతరాలను తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత లోపించిందని ఆరోపించారు, ఉన్న వార్డునే రెండుగా విభజించిన వాటికి సంబంధించి ఏఏ కాలనీలను ఎలా సర్దుబాటు చేశారన్నది అనుమానంగా ఉన్నది. ప్రాథమిక వివరాలను అధికారులు వెల్లడించినప్పటికీ అందుకు సంబంధించిన వార్డు మ్యాపులను ప్రకటించకపోవటంతో స్పష్టత లోపించిందని అన్నారు, ప్రజాభిప్రాయ సేకరణ ఏ విధంగా చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎవరి అభిప్రాయం తీసుకోకుండానే ఏక పక్షంగా డివిజన్లు ఏర్పాటు చేశారని.. డివిజన్లు ఏవిధంగా డిలిమిటేషన్ చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాజేశ్వర్ రావు , శ్రీకర్ రావు, కంచి మహేధర్, పులి గోపి, వినోద్ గౌడ్, ప్రేమ్, నాగరాజు, రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# గోగులమూడిరాజుకు అంబేద్కర్ సేవరత్న అవార్డు ప్రధానం

కంకిపాడు:గన్నవరం : కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం కుందేరుకు చెందిన మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజుకు ఆదివారం సాయంత్రం గుంటూరులో జరిగిన మాలల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవరత్న అవార్డును అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జాతి ఔన్నత్యం కోసం కృషి చేస్తున్నటువంటి వ్యక్తులను సత్కరించటంలో భాగంగా గోగులమూడి రాజు చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు డా. గోదా జాన్ పాల్ చేతుల మీదుగా ప్రధానం చేసినట్లు రాజు తెలిపారు. డా.బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు అందుకున్న రాజు ను దళిత సంఘాలతో పాటు, పలు ప్రముఖులు అభినందించారు.

# విశాఖ సిఐటీయు బహిరంగ సభను జయప్రదం చేయాలి: తాతబ్బాయి



గన్నవరం : జనవరి 4న జరగనున్న సిఐటియు బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు గన్నవరం మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి కార్మికులకు పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సి.ఐ.టి.యు. కార్యాలయంలో జాతీయ మహాసభల జయప్రదం కోసం సి.ఐ.టి.యు. మండల నాయకురాలు మామిడి నాగమణి జెండా ఎగరవేసారు. ఈ సందర్భంగా తాతబ్బాయి మాట్లాడుతూ, భారత కార్మిక హక్కుల రథసారథి సి.ఐ.టి.యు. జాతీయ 18వ మహాసభలకు విశాఖపట్నం వేధిక కానుందని విశాఖపట్నం లో 5 రోజులు జరగబోయే ఈ మహాసభల్లో కార్మికుల హక్కుల కోసం సాధించిన చట్టాలను పరిరక్షణ కోసం, విశాఖ ఉక్కు కర్మాగార పరిరక్షణ కోసం, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేఖ విధానాల పై పోరాటాల రూపకల్పన జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జనవరి 4న జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్మికులు హాజరై జయప్రదం చేయాలని, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం చేపట్టే ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మామిడి గణేష్, ముఠావర్కర్ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి.మరియదాసు, మోటమర్రి, నాగ బ్రహ్మాచారి, పఠాన్ సర్దార్, మిరప నాగేశ్వరావు, ఆశ, అంగన్వాడీ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎంపిక



తొర్రూరు, డిసెంబర్ 15 వాయిస్ టుడే : తొర్రూర్ డివిజన్ కేంద్రం లోని వందేమాతరం ఫౌండేషన్ లో ఈరోజు జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యనిర్వాక వర్గ సమావేశంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుగా జంజి రాల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుడిబోయిన గోపికృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ తెలకపల్లి పెంటయ్య, జిల్లా కార్యవాహ శ్రీ పింగిలి శ్రీనివాస్ గారు, జిల్లా బాధ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ విద్యార్థుల స్టేట్ లెవెల్ ప్రతిభ



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 15 : వరంగల్ అండర్ రైల్వే కరీమాబాద్ లో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్ విద్యార్థులు అబాకస్ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ చూపడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులను అయన అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ కాజీపేటలో విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన అబాకస్ స్కిల్ కరికులం పోటీలలో పాఠశాల నుంచి పాల్గొన్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపించడంతోపాటు నాలుగవ తరగతి కి చెందిన జి రుత్విక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం, మరియు ఐదవ తరగతికి చెందిన బి. సిరి స్టార్ ఛాంపియన్ గెలుచుకోవడం జరిగిందని అన్నారు. కరస్పాండెంట్ కోడం శ్రీధర్ మాట్లాడుతూ డిసెంబర్ నెల చివరి వారంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని జాతీయస్థాయికి పాఠశాల విద్యార్థులు తప్పక ఎంపిక అవుతారని ఆశించారు. కార్యక్రమంలో అబాకస్ ఉపాధ్యాయినిలు కే.లక్ష్మీ ప్రసన్న, ఎం. దివ్య, ఏ.కవిత,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారని వారు తెలిపారు.

వాయిస్ టుడే
మంగళవారం డిసెంబరు 16, 2025

# ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

**అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి..**

**నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు చేస్తున్నాం..**

**ప్రజల భాగస్వామ్యంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి**

**ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నా..**

**అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే నాయిని**



కాజీపేట, వాయిస్ టుడే: ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజవర్గ పరిధిలోని 47 వ డివిజ బోడగుట్ట,31 వ డివిజన్ శాయంపేట %బాజ% కాలనీ,8 వ డివిజన్ గుడి బండల్ లలో సుమారు 1.70 కోట్ల రూపాయలతో అంతర్గత రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ లలో పర్యటించిన ఎమ్మెల్యే నేరుగా ప్రజలతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన ప్రతి కాలనీలో అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటికే నియోజవర్గంలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,శంకుస్థాపన చేసిన అనతి కాలంలోనే పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో పలు కాలనీల్లో కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న చాలా కాలనీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తరువాత నియోజకవర్గం ప్రత్యేక అభివృద్ధి జరుగుతున్నదని..రానున్న రోజుల్లో మరింత మెరుగైన పాలన అందిస్తామని అన్నారు. బోడగుట్ట గ్రామానికి ప్రధాన రహదారి నుంచి రోడ్డు వెడల్పు చేయాలని స్థానిక ప్రజలు కోరగా సంబధిత అధికారులకు ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. శాయంపేట దళిత కాలనీలో చాలా వరకు నూతన రోడ్లు వేశామని మిగిలిన అన్ని రోడ్లు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక శాయంపేట కార్పొరేటర్ మామిండ్ల రాజు,కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,విజయ శ్రీ రజాలీ,స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,అధికారులు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం

**సిబ్బందికి వైద్య పరీక్షలు**

**పట్టణ ఏరియా కమల నెహ్రూ వైద్యుల ద్వారా వైద్యసేవలు**






నాగార్జునసాగర్ డిసెంబర్ 15 వాయిస్ టుడే ప్రతినిధి : నందికొండ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని,సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ ఏరియా కమల నెహ్రూ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యులు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు,ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ కార్యాలయంలో,డాక్టర్ హరీష్ పరిరక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించారు,నందికొండ మున్సిపల్ కమిషనర్ చింత వేణు మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్తు చేశారు, అలాగే,వైద్య శిబిరం ద్వారా సీజనల్ వ్యాధులను గుర్తించి వాటి నిర్మూలనకు వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని తెలియచేశారు,ఈ సందర్భంగా వైద్యులు వైద్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వాతావరణ మార్పుల వల్ల,నిత్యం కాలుష్యం మధ్య పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా ముందుగానే గుర్తించి చికిత్స అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు,సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు,సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు, పరీక్షల్లో ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తేలితే,వారికి ఉచితంగా మందులు,అవసరమైన సలహాలు అందిస్తామని వైద్యులు తెలిపారు,ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,మున్సిపల్ సిబ్బంది నిరంతరం ప్రజా సేవలో ఉంటారని,వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం తమ బాధ్యత అని తెలిపారు.ఇలాంటి వైద్య శిబిరాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో,శ్రీనివాస్ టీబీ జిల్లా కోఆర్డినేటర్,జీవన కుమార్,సూపర్ వైజర్, లెనిన్,ఎక్సరే టెక్నీషియన్,లింగయ్య గంగబాయి, తిరుమలాచారి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నాచారం షాహి పరిశ్రమ మహిళా కార్మికుల సమ్మె 8వ రోజుకు

**చర్చలు ఫలించకపోతే పోరాటం ఉధృతం**

**సిఐటియు**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**

నాచారం (వాయిస్ టుడే):నాచారం షాహి పరిశ్రమలో పనిచేస్తున్న మహిళా కార్మికులు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె ఎనిమిదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కోశాధికారి పి.గణేష్ అధ్యక్షత వహించారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. మహిళా కార్మికుల పోరాటాలు చరిత్రలో ఎన్నో విజయాలు సాధించాయని గుర్తు చేశారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ యాజమాన్యం లాభాలు గడిస్తోందని, అయినా వేతనాల పెంపుపై స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. గత ఎనిమిది రోజులుగా కార్మికులు స్వతంత్రంగా సమ్మె చేస్తున్నప్పటికీ యాజమాన్యం నుంచి సరైన స్పందన రాకపోవడంతో సిఐటియు అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ పోరాటం విజయవంతం అయ్యే వరకు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అన్ని కార్మిక సంఘాల మద్దతు కూడగట్టేందుకు సిఐటియు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గతంలో చెన్నై సాంసంగ్ కంపెనీ కార్మికుల పోరాటంలో సిఐటియు ఎలా అండగా నిలిచిందో, అదే విధంగా షాహి పరిశ్రమ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వెన్నుదన్నుగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ నెల 17, 18 తేదీల్లో ఢిల్లీలో జరిగే సిఐటియు జాతీయ కమిటీ సమావేశంలో షాహి పరిశ్రమలో జరుగుతున్న సమ్మె అంశాన్ని ప్రస్తావిస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా షాహి పరిశ్రమలతో పాటు ఇతర కంపెనీల ముందు ధర్నాలు చేపట్టేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. జెసిఎల్ వద్ద చర్చలు జరపాలని కార్మికులకు సూచించగా, యాజమాన్యం రేపు చర్చలకు రావడానికి అంగీకరించిందని చెప్పారు. చర్చలు కార్మికులకు అనుకూలంగా ఫలిస్తే సమ్మె విరమిస్తామని, లేదంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు రమేష్, రమ, సోమన్న, ఈశ్వరరావు, సుధాకర్, జె.వెంకటేష్, కవిత, జిల్లా నాయకులు జి.శ్రీనివాసులు, వెంకన్న, రాజశేఖర్, సత్యనారాయణ, రమేష్, సంతోష్, నర్సింగరావు, టియుసిఐ నేత ప్రవీణ్, ఐఎఫ్టియు నేతలు శివబాబు, అరుణ, ఏఐటీయూ నాయకుడు సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## కుకట్పల్లిలో మకుట డెవలపర్స్ 'మకుట తరంగ'

# లాంచ్ అనంతరం బలమైన స్పందన

డెవలపర్స్ తమ అల్ట్రా-లగ్జరీ నివాస ప్రాజెక్ట్ మకుట తరంగకు లాంచ్ అనంతరం అద్భుతమైన స్పందన లభించినట్లు ప్రకటించింది, హైదరాబాద్ లోని కుకట్ పల్లి హృదయంలో ఉన్న ఈ ప్రాజెక్ట్ ప్రారంభించిన తక్కువ సమయంలోనే గణనీయమైన కొనుగోలుదారుల ఆసక్తిని నమోదు చేసుకుంది. ఇప్పటికే అనేక యూనిట్లు విక్రయమవడం ద్వారా, నగరంలోని సౌకర్యవంతమైన ప్రాంతాల్లో నాణ్యమైన లగ్జరీ ఇళ్లకు పెరుగుతున్న డిమాండ్ను ఇది మరింత స్పష్టం చేస్తోంది. మకుట తరంగ కేవలం ఒక నివాస ప్రాజెక్ట్ మాత్రమే కాదు, హైదరాబాద్లోని అత్యంత చురుకైన ప్రాంతాల్లో ఒకటైన కూకట్పల్లిలో ప్రశాంతమైన, విశాలమైన మరియు శుభ్రమైన జీవనశైలిని అందించాలనే ఆలోచనలో ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు.

# వార్డుల పునర్విభజనపై జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



కూకట్ పల్లిబీ డిసెంబర్ 15(వాయిస్ టుడే) : నియోజకవర్గం వార్డుల పునర్విభజనపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు సమస్యలను పరిష్కరించాలని కోరిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. జీహెచ్ఎంసీ పునర్వభజనలో కొన్ని డివిజన్లకు సంబంధించి ఇబ్బందులు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరుతూ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు కాంగ్రెస్ నేతలు వినతి పత్రం అందించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్య పరిష్కారమయ్యేందుకు పై అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, లక్ష్మయ్య, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎండీ హుస్సేన్, డివిజన్ అధ్యక్ష్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈదులకుంటతండా ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి

తొర్రూరు, డిసెంబర్ 15 వాయిస్ టుడే : మండలంలోని ఈదులకుంట తండా పంచాయతీలో ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తయింది. ఉప సర్పంచ్ ఎన్నిక కోసం సోమవారం మండలంలోని తండా పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు.సర్పంచ్ బానోతు రజినితో పాటు ఆరుగురు వార్డు సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.ఈ ఎన్నిక కోసం వార్డు సభ్యుల్లో ఒకరు మాలోతు యాకూబు పేరును ప్రతిపాదించగా మరొకరు బలపరిచారు. ఒకరి పేరును మాత్రమే నామినేట్ చేయడంతో ఆయన ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు రజిని, ఉప సర్పంచ్ మాలోతు యాకూబ్ మాట్లాడుతూ ఈదులకుంట తండా పంచాయతీ ప్రజలు తమపై నమ్మకం ఉంచి గెలిపించడం ఆనందంగా ఉందని, తండా ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలిపారు. తండాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ఐదేళ్ల కాల పరిమితిలో పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాలోతు వీరన్న, గుగులోతు ద్వాలి, మాలోతు పద్మ, నేతావత్ వినోద, బానోతు రవి తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు

తొర్రూరు, డిసెంబర్ 15 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నరసయ్య అధ్యక్షతన సోమవారం పలుసేవ కార్యక్రమాలను చేపట్టారు. శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ మురిపిరాల నందు రైతులు, డ్రైవర్లకు అన్న ప్రసాద వితరణ, చలికి ఇబ్బంది పడకుండా 30 మంది హమాలీ వర్కర్లకు బ్లాంకెట్లు, రైతులు,డ్రైవర్లకు జ్యూట్ బ్యాగులు,హమాలీ వర్కర్లకు టీ షర్ట్ లు, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. హైదరాబాదులో జరిగిన మల్టిపుల్ కౌన్సిల్ క్యాట్, ఎల్సిఐఎఫ్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంటర్నేషనల్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ మార్క్ ఎస్. లయోన్ చేతుల మీదుగా తొర్రూరు క్లబ్ ఒక పిఎంజెఎఫ్, మూడు ఎంజెఎఫ్ లు చేసినందుకు గుర్తింపు ప్రశంసా పత్రము అందుకున్న క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రామ నర్సయ్య కు క్లబ్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న,రీజియన్ చైర్మన్ దామెర సరేష్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్, క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, లయన్ యశ్వంత్,కాటన్ పర్చేస్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పోరాడి గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యం.రాజ్‌కుమార్‌స్వామి

**నాకు ఓటు వేసి గెలిపించిన కుప్ప నగర్ గ్రామ ప్రజలకు**

**ప్రతి అన్నలకు తమ్ములకు అక్క చెల్లెలకు నా ధన్యవాదాలు**

**విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ యం. రాజ్ కుమార్ స్వామి**

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం డిసెంబర్ 15: ఝరాసంగం మండల కేంద్రమైన కుప్ప నగర్ గ్రామంలో మండలంలోని కుప్ప నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యం. రాజ్ కుమార్ స్వామి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాట్లాడుతూ యం రాజ్ కుమార్ స్వామి. అండదండలతో ఆశీర్వదించిన నా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా. మన గ్రామ అభివృద్ధి యే నా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కుప్ప నగర్ గ్రామ ప్రజల మధనపడడంతో ఆదివారం సాగిన ఎన్నికలో ప్రజలు ఓటు ద్వారా గెలుపుతో ప్రజా తీర్పు వెలువడింది అని తెలిపారు. నా కోసం నా గెలుపే మీ గెలుపు గా భావించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, నా అన్నదమ్ములకు, నా అక్క చెల్లెలకు, నా గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వాయిస్ టుడే
మంగళవారం డిసెంబరు 16, 2025





## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్

# 75వ మెమోరియల్ డే

## 20 రాష్ట్రాల కాపు-పటేల్ నాయకుల సమక్షంలో ఐక్యతా సంకల్పం

**కరంసద్ (గుజరాత్), డిసెంబర్ 15 : వాయిస్ టుడే**

దేశ సమైక్యతకు మూలస్తంభమైన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ మెమోరియల్ డేను గుజరాత్ రాష్ట్రం కరంసద్‌లో ఘనంగా నిర్వహించారు. సర్దార్ మిషన్ మరియు – సర్దార్ పటేల్ రీసెర్చ్ సెంటర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, సంస్థ చైర్మన్ చిరాగ్ పటేల్ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మస్థలం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం పటేల్ మెమోరియల్ స్టేడియంలో జాతీయ స్థాయి సమావేశం నిర్వహించారు. నార్త్ ఇండియా రాష్ట్రాల నుంచి కాపు%–%పటేల్ ముఖ్య నాయకులు, సుమారు 20 రాష్ట్రాల అధ్యక్షులు ఈ కార్యక్రమానికి హాజరై కాపు సమాజ ఐక్యతపై విస్తృతంగా చర్చించారు.

### సౌత్ ఇండియా నుంచి ప్రముఖుల హాజరు

ఈ సమావేశానికి సౌత్ ఇండియా నుంచి భారతీయ కాపు ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, అమెరికా GMA కన్వీనర్ రజనీకాంత్ పటేల్ సంగని, పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

### సర్దార్ వల్లభాయ్ పటేల్ అవార్డుల ప్రదానం

గత రెండు–మూడు దశాబ్దాలుగా కాపు కుల ఐక్యత, సామాజిక సేవ రంగాల్లో నిరంతరం కృషి చేస్తున్న సుమారు 15 మంది రాష్ట్ర స్థాయి నాయకులకు సర్దార్ వల్లభాయ్ పటేల్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డులు ప్రదానం చేశారు. అవార్డులుగా మెడల్స్, పతకాలు, శాలువలతో ఘనంగా సత్కరించారు.












సౌత్ ఇండియా నుంచి కొండ దేవయ్య పటేల్, రజనీకాంత్ పటేల్ (GMA కన్వీనర్), కొత్త లక్ష్మణ్ పటేల్ లకు సర్దార్ వల్లభాయ్ పటేల్ అవార్డులు అందజేశారు.

### కొండ దేవయ్య పటేల్ మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు

ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, “గత రెండు దశాబ్దాలుగా కుల ఐక్యత కోసం చేసిన సేవలకు గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పొందాను. నేడు తెలంగాణను నిజాం పాలన నుంచి విముక్తి చేసిన జాతీయ నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో అవార్డు లభించడం గర్వకారణం” అన్నారు.మున్నూరు కాపు పటేల్స్ ఐక్యత కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఈ సమయంలో, కొంతమంది స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కులాన్ని విభజించి రాజకీయ పార్టీలకు ఉపయోగిస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో కాపులు ఉన్నారని, ప్రాంతాల్ని బట్టి 12 భిన్న పేర్లతో పిలవబడుతున్నారని నార్త్ ఇండియా నాయకులు వివరించినట్టు తెలిపారు.

### 20 కోట్ల జనాభాతో కాపు-పటేల్ సమాజ బలం

ప్రపంచవ్యాప్తంగా కాపు–పటేల్ సమాజ జనాభా అధికంగా ఉందని, రెండు తెలుగు రాష్ట్రాల్లో కాపులు ఐక్యంగా కృషి చేస్తే ముఖ్యమంత్రి స్థాయి నాయకత్వం సాధించవచ్చని, తద్వారా రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం కాపు సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, జాతీయ స్థాయిలో ఐక్యతా సంకల్పానికి బలమైన సందేశాన్ని ఇచ్చింది.

### కాపు-పటేల్ సమాజ ఐక్యతే సర్దార్ పటేల్‌కు నిజమైన నివాళి
### రజనీకాంత్ పటేల్ (అమెరికా GMA కన్వీనర్)

సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ మెమోరియల్ డే సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి సమావేశంలో అమెరికా GMA కన్వీనర్ రజనీకాంత్ పటేల్ మాట్లాడారు. “దేశ సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలే నేటి కాపు–పటేల్ సమాజానికి మార్గదర్శకం. రాష్ట్రాలు, ప్రాంతాలు, పేర్ల భేదాలను పక్కనపెట్టి ఒకే లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే సమాజానికి గౌరవప్రదమైన స్థానం లభిస్తుంది” అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన కాపు–పటేల్ సమాజం అపార శక్తిని కలిగి ఉందని, ఆ శక్తిని ఐక్యతతో వినియోగించుకుంటే రాజకీయంగా, ఆర్థికంగా మరింత బలోపేతం అవుతామని తెలిపారు. విదేశాల్లో నివసిస్తున్న కాపు–పటేల్ వర్గాలు కూడా మాతృభూమి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### యువతే కాపు-పటేల్ సమాజ భవిష్యత్ శక్తి - కొత్త లక్ష్మణ్ పటేల్ (పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్)

సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ మెమోరియల్ డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడారు. “సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ఐక్యత మార్గాన్ని యువత ముందుకు తీసుకెళ్లాలి. విద్య, ఉపాధి, నాయకత్వం దిశగా యువతను సంఘటితం చేయడమే పటేల్ యూత్ ఫోర్స్ ప్రధాన లక్ష్యం” అని తెలిపారు. కొంతమంది స్వార్థ రాజకీయ శక్తులు కులాన్ని విభజించే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించిన ఆయన, వాటిని తిప్పికొట్టి ఒక్క వేదికపై నిలబడితేనే కాపు%–%పటేల్ సమాజానికి రాజకీయ ప్రాధాన్యం లభిస్తుందని అన్నారు. యువత చైతన్యంతో కాపు సమాజం రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో కీలక శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.